క్లుప్తంగా

బీసీల అభ్యున్నతికి కృషి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

జనగామ రూరల్: బీసీల అభ్యున్నతి కోసం మన ఆలోచన సాధన సమితి కృషి చేస్తుందని బీసీ కుల సంఘాల జిల్లా సమన్వయకర్త కన్న పరశురాములు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న 'మన ఆలోచన సాధన సమితి' ఆవిర్భావ సభ వాల్ పోస్టర్, కరపత్రాలను ఆయన సోమవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరశురాములు మాట్లాడుతూ బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్న కటకం నర్సింగరావు నేతృత్వంలో ప్రారంభించనున్న మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. మామిండ్ల ఆంజనేయులు, సిద్దం శివకుమార్, పిట్టల సురేష్ , రామకృష్ణ, కుమారస్వామి పాల్గొన్నారు.

కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

రఘునాథపల్లి: హనుమకొండ–హైదరాబాద్ జాతీయ రహదారిలోని గోవర్ధనగిరి వద్ద బస్సు కోసం వేచి చూస్తున్న ఇద్దరిని ఓ కారు ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ఎండీ గౌస్‌పాషా, ఎండీ అఫూపాషాలు జనగామకు వెళ్లేందుకు బస్టాప్ వద్ద బస్సు కోసం ఎదురు చూస్తున్నారు. అదే సమయంలో హనుమకొండ నుంచి జనగామ వైపు వెళ్తున్న కారు వారిని ఢీ కొట్టింది. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి 108లో జనగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

కోలుకొండలో బాలుడికి..

దేవరుప్పుల: కోలుకొండలో కారు ఢీకొట్టిన ఘటనలో ఓ బాలుడికి సోమవారం తీవ్ర గాయలయ్యాయి. గ్రామస్తుల కథనం మేరకు... జనగామ నుంచి పాలకుర్తికి వెళ్తున్న కారు(టీఎస్07హెచ్ఎల్1889) కోలుకొండ ప్రాథమిక పాఠశాల వద్ద ఇదే గ్రామానికి చెందిన కన్నెబోయిన శ్రీవిష్ణు అనే బాలుడు రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనతో ఆ బాలుడికి తీవ్రగాయలయ్యాయి. చికిత్స కోసం జనగామకు తరలించగా పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కారు డ్రైవరు అజాగ్రత్తతో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదం జరిగిందని తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.

పారదర్శకంగా భూ సంబంధిత సేవలు



పాలకుర్తి: భూ భారతి చట్టంతో పారదర్శకంగా భూ సంబంధిత సేవలు అందనున్నాయని ఏడీఓ రామారావు నాయక్ అన్నారు. సోమవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో భూ భారతి చట్టం ప్రారంభోత్సవాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు మండల కేంద్రంలో వీక్షించారు. ఈ సందర్భంగా ఏడీఓ మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి వ్యవస్థలోని లోపాలను సరి చేస్తూ భూ భారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. ఏఓ శరత్‌చంద్ర, చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంజులా భాస్కర్, ఎల్లరాయని తొర్రూరు సహకార సొసైటీ అధ్యక్షుడు మైసిరెడ్డి, మండల రైతులు ఉన్నారు.

ముగిసిన ఆలయ పునఃప్రతిష్ఠాపన వేడుకలు



జనగామ: జనగామ జిల్లా కేంద్రం హెడ్ పోస్టాఫీసు ఏరియాలోని సంతోషీమాత, శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మహారాజ గోపుర, ధ్వజస్తంభ, పరివార సమేత విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు సోమవారంతో ముగిసాయి. ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో వేద పురాణం మహేశ్వర శర్మ వైదిక నిర్వహణలో ఐదు రోజుల పాటు పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. 11.05 గంటలకు ప్రాణ ప్రతిష్ఠ, బలిహరణ, పూర్ణాహుతి హోమంతో వేడుకలను ముగించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనం ఇచ్చిన తర్వాత మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మొదట ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆలయ ప్రతిష్ఠాపన వేడుకలకు హాజరయ్యారు. వేద పండితులు మహేశ్వర శర్మ ఆయనను ఆశీర్వదించి సత్కరించారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

సాక్షి నెట్‌వర్క్: రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, యువతకు ఆదర్శ ప్రాయుడైన డాక్టర్ బాబా సాహెబ్ భీంరావ్ అంబేడ్కర్ జయంతిని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలతోపాటు పలు గ్రామాల్లో ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్, దళిత, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: నాగిరెడ్డిపల్లిలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి



జనగామ రూరల్: పార్టీ కార్యాలయంలో.. డీసీసీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో.. డీఈ రాంబాబు తదితరులు



జనగామ రూరల్: టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..



పాలకుర్తి: విష్ణుపురంలో.. ఏసీపీ నర్సయ్య తదితరులు





పాలకుర్తి: వావిలాలలో.. చిన్నారులు



పాలకుర్తి టౌన్: నివాళులరిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



జనగామ రూరల్: పట్టణంలోని ధర్మకంచలో.. అంబేడ్కర్ సంఘం నాయకులు



జఫర్‌గఢ్: వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రాజయ్య



రఘునాథపల్లిలో..



కొడకండ్లలో.. కాంగ్రెస్ నాయకులు



చిల్పూరు: ప్రతిజ్ఞ చేస్తున్న చిల్పూరు ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్‌రావు తదితరులు



లింగాలఘణపురంలో.. తహసీల్దార్ రవీందర్



నర్మెట: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంఈఓ ఐలయ్య



బచ్చన్నపేటలో..



జనగామ రూరల్: వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో..



జనగామ రూరల్: రైల్వేస్టేషన్‌లో మజ్జిగ పంపిణీ చేస్తున్న ముస్లింలు



జనగామ రూరల్: సీఐటీయూ ఆధ్వర్యంలో..



జనగామ రూరల్: యశ్వంతాపూర్‌లో..



తరిగొప్పులలో..



దేవరుప్పల: కామారెడ్డిగూడెంలో.. కాంగ్రెస్ నాయకులు

అకాల వర్షం.. అపార నష్టం



లింగాలఘణపురం: మామిడి తోటలో రాలిన కాయలను పరిశీలిస్తున్న అధికారులు



చిల్పూరు: దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న ఆర్డీఓ వెంకన్న



తరిగొప్పుల: బొత్తలపర్రెలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న ఏఈఓ ప్రవళిక

- దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

లింగాలఘణపురం: మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన వడగళ్లు, ఈదురు గాలులతో కూడిన వర్షాంతో వరి , మామిడి తోటలకు నష్టం వాటిల్లింది. సోమవారం డీఏఓ రామారావునాయక్, ఉద్యానవన శాఖ జిల్లా శ్రీధర్ మండలంలోని కళ్లెం, మాణిక్యాపురం, ఏనెబావి, సిరిపురం గ్రామాల్లో పర్యటించిన జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. వరి 240 ఎకరాలు, మామిడి తోటలు 125 ఎకరాల్లో నష్టం జరిగినట్లు నివేదిక అందజేశారు. కళ్లెం పరిధిలో 200 ఎకరాల్లో రెవెన్యూ పరిధిలోని గ్రామాల్లో వరి, 70 ఎకరాల్లో మామిడి, సిరిపురంలో వరి 25 ఎకరాలు, మామిడి 45 ఎకరాలు, చిన్నరాజీపేట రెవెన్యూ పరిధిలో 15 ఎకరాలు వరి, 10 మామిడి తోటలకు నష్టం జరిగిందని ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక ఇవ్వడం జరిగిందని ఏఓ వెంకటేశ్వర్లు తెలిపారు. వీరితో పాటు ఏడీఏ వసంతసుగుణ, ఏఈఓ ప్రత్యూష తదితరులు ఉన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు: మండలంలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ వెంకన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టం వివరాలను తెలుసుకుని ఉన్నతాధికారులకు తెలియ జేస్తామని తెలిపారు. తహసీల్దార్ సరస్వతి, వ్యవసాయాధికారి నసీరుద్దీన్, ఆర్ఐ చీకటి వినీత్, ఏఈఓలు వినయ్‌కుమార్, నర్సింహులు, యాకూబ్ తదితరులు ఉన్నారు.

తరిగొప్పుల: ఆదివారం ఈదురుగాలులు, వడగండ్లతో కురిసిన అకాల వర్షానికి అపార నష్టం వాటిల్లింది. బొంతగట్టునాగారం, బొత్తలపర్రె గ్రామాల్లో సుమారు 60 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏఈఓ ప్రవళిక సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పంట నష్టాన్ని పరిశీలించారు.

వాస్తవ పరిస్థితులను ఉన్నతాధికారులకు నివేదిస్తాం

దేవరుప్పుల: అకాల వర్షం, వడగళ్లతో నష్టపోయిన వరిపంట వాస్తవ పరిస్థితులను ఉన్నతాధికారులకు నివేదిస్తామని వ్యవసాయ విస్తీర్ణాధికారి ఎ సంతోష్ తెలిపారు. ధర్మాపురం పరిధి సీత్యాతండా, మల్యాతండా తదితర ప్రాంతాల్లో ఆదివారం రాత్రి కురిసిన రాళ్లవానతో నష్టపోయిన వరిపంట పొలాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక సందర్శనలో 60 మంది రైతులకు చెందిన 85 ఎకరాల్లో వరిపంట నేలరాలిందని పేర్కొన్నారు. బాధిత రైతులు ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించాలని కోరారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బచ్చన్నపేట: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత అన్నారు. సోమవారం సాల్వాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, నాయకులు బండకింది హరిబాబుగౌడ్, వెంకటేష్, సీసీ నర్సింహులు, కేంద్రం నిర్వాహకులు పద్మ, నవనీత, సోని, లక్ష్మి, ధనలక్ష్మి, వీఓఏ రేణుక పాల్గొన్నారు.

కాషాయ జెండా ఎగరడం ఖాయం

నర్మెట: తెలంగాణ లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని, రాన్నుది బీజేపీ ప్రభుత్వమేనని పార్టీ మండల శాఖ కన్వీనర్ సాక్కం అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు అన్నారు. సోమవారం బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ధాన్యం కొనుగోల కేంద్రాలను సందర్శించి ఆలయాలను శుభ్రపరిచారు. జంగిటి నాగేశ్వర్, రాజబోయిన జహంగీర్, శ్రీనివాస్, మెతుకు సిద్దులు, బొల్లం అవినాష్, గంగం గాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రజతోత్సవంతో పూర్వవైభవం



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎర్రబెల్లి తదితరులు

- మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల: ఓరుగల్లులో తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవంతో పార్టీకి పూర్వవైభవం సంతరించుకోనుందని మాజీ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశానికి తీగల దయాకర్‌గౌడ అధ్యక్షత వహించగ ఆయన పాల్గొని ఓరుగల్లు బీఆర్ఎస్ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాయకులు పల్ల సుందర్‌రామిరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, బస్వ మల్లేష్, గాంధీనాయక్, నర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

బచ్చన్నపేట: ఈనెల 27న ఎల్కతుర్తిలో తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మండల కేంద్రంలో రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, మండల అధ్యక్షుడు బొడిగం చెంద్రారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: పట్టణంలోని 21వ వార్డులో బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల రాజు ఆధ్వర్యంలో రజతోత్సవ మహా సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రామకృష్ణ, బీరయ్య, రాజు, కేశవులు, రమేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ నాయకుల విధేయతకే వదిలేస్తున్నాం'

దేవరుప్పుల: మండల కేంద్రంలోని చౌరస్తాలో తలపెట్టిన బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో ప్రొటోకాల్ విస్మరణలో బీఆర్ఎస్ నాయకుల విధేయతకే వదిలేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. దేవరుప్పుల చౌరస్తాలో విగ్రహదాత ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని ప్రథమ పౌరురాలిగా గౌరవ ప్రదంగా ఆహ్వానించాలని కమిటీకి సూచిస్తే పరోక్షంగా బీఆర్ఎస్ నాయకులు విస్మరించే చర్యలు చేపట్టడం శోచనీయమన్నారు. కొడకండ్ల మార్కెట్ చైర్‌పర్సన్ నల్ల ఆండాలు, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నాగరాజు, సజ్జన్, నల్ల సత్యనారాయణ, రమేష్, రామచంద్రునాయక్,ఉప్పలయ్య, ఓడపల్లి రవీందర్ ,అనిల్, నర్సయ్య, రాజేందర్, ఉమేష్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

జనగామ రూరల్: వడగళ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సొంబరాజు యాదగిరి కోరారు. సోమవారం మండలంలోని సిద్దంకి, ఎల్లంల, పెంబర్తి, పసరమడ్ల, గ్రామాల్లో ఆయన అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి మాట్లాడారు. వర్షానికి దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.30వేల నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యుడు ఉపేందర్, రైతులు గురజాల లక్ష్మీ నరసింహారెడ్డి, బోళ్ల అంజయ్య, మడిపల్లి సుధాకర్, గాజుల నరసయ్య,దొమ్మాల సుధాకర్ రెడ్డి,నాయిని , పుప్పాల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించాలి



నర్మెట: పాదయాత్రలో నాయకులు

నర్మెట: జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ నినాదంతో డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం చివరిరోజు మండల కేంద్రంలో పాదయాత్ర చేపట్టాయి. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మోటె శ్రీనివాస్, నాయకులు భూక్య జయరాం, కూకట్ల చంద్రమౌళి, యసర్ల అంజయ్య, ఫరీదుల యాదయ్య, గొల్లపల్లి కుమారస్వామి, వంగ భూపాల్‌రెడ్డి, బుర్రా రాజు, దేవులపల్లి భాగ్యలక్ష్మి, పులి రేణుక తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: దేశ ప్రజలకు సర్వ హక్కులను కల్పిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదని కార్యక్రమ ఇన్‌ఛార్జీ పుర్మ ఆగంరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సాల్వాపూర్, పడమటికేశ్వాపూర్ గ్రామాలలో జై బాపు జైభీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో గ్రామాల్లో పాదయాత్రగా తిరుగుతూ బీజేపీ రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తెలుసుకొని తిప్పికొట్టాలని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత, మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, నాయకులు జంగిటి విద్యానాథ్, జయరెడ్డి, కావ్యశ్రీరెడ్డి, ఇజ్జగిరి రాములు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకుడు బెలిదే వెంకన్న ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ, పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి, అన్నెబోయిన భిక్షపతి, బానోత్ రాజేష్‌నాయక్, రడపాక సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం: అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన వీధుల్లో ర్యాలీగా తిరుగుతూ నినాదాలు చేశారు. మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు దిలీప్‌రెడ్డి, నాయకులు గణపతి, మూర్తి, రాజిరెడ్డి, మల్లేశం, మార్కెట్ డైరెక్టర్ శ్రీలతారెడ్డి, రాజు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి

జఫర్‌గఢ్: పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత అన్నారు. పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కోనాయిచలం, హిమ్మత్‌నగర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారంపై అవగాహన కల్పించారు. టీచర్లు ఉపేంద్ర, శారద, గీతారాణి, సునీత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చిల్పూరు: వంగాలపల్లి గ్రామంలోని సాయిబాబ ఆలయం ఎదుట సోమవారం బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ అరూరి ప్రణితప్రదీప్ ప్రారంభించారు. కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ స్వప్న, అనిత, సదానందం, రమేష్, శ్రీవాణి, వెంకటమ్మ, పద్మ, ప్రమీల, అన్నమ్మ, బాలస్వామి, హేమలత, వాసుమతి పాల్గొన్నారు.

పేదల కడుపునిండాలి



బచ్చన్నపేట: పేదల కడుపు నింపడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. సోమవారం పడమటికేశ్వాపూర్ గ్రామంలో ఆరిఫాఖాసిమ్ దంపతుల పూరి గుడిసెలో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో వండిన భోజనాన్ని ఆరగించారు. మార్కెట్ చైర్మన్ శ్వేత, ఆగంరెడ్డి, కావ్యశ్రీ, జయ, పరశురాములు, రమేష్, సంతోష్‌రెడ్డి, నర్సింహయాదవ్ పాల్గొన్నారు.

నివాళి

కొడకండ్ల: నీలిబండతండాకు చెందిన ఏఆర్ మహిళా కానిస్టేబుల్ గుగులోత్ నీల ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం దయాకర్‌రావు మృతురాలి నివాసానికి వెళ్లి నీల చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రామోజీ, నాయకులు అభిమన్‌గాంధీ, జ్యోతి, సోమరాములు, వెంకటేశ్వర్‌రావు, సోమాని తదితరులు ఉన్నారు.